The validity of the proceedings is being questioned by the point of order. తమరు రూలింగు యివ్వండి. We will abide by it. బయట మేము విన్నది ఏమిటంటే కేబినెట్ సమావేశములోనూ, మీకూ చెప్పకుండా సెక్రటరిగారి ద్వారా డ్యెరెక్టు చేశారని అందుకు వారు విచారం వ్యక్తం చేశారని ....

మిస్టర్ స్పీకర్:– వారు చెప్పింది విన్నారా? లేదా .....

శ్రీ పి. నాగేశ్వరరావు:– విన్నాను.

మిస్టర్ స్పీకర్:– కేబినెట్‌లో డిస్కషన్ అయినది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– లేటరు స్టేజ్‌లో, after summoning of this House by the Governor ..... It is an internal matter. House by the Governor ..... కెబినెట్ సమావేశములో చర్చకు ఏదో వచ్చిందని – అందుకు విచారం వ్యక్తము చేశారన్నారు. It is an internal matter. 12 మంది–16 మంది మంత్రులు రాజీనామా యిచ్చారని చెప్పారు. మేము పత్రికలలో ఫోటోలతో సహా చూశాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీరు తొందరపడవద్దు. హౌస్ కావలసిన వారము. హౌస్‌లో ప్రొసీడింగ్స్ నడిపించుకోవాలనే ఉద్దేశ్యములో ఉన్నవారము. క్లారిఫై చేస్తే మాకేమీ అభ్యంతరం లేదు. కొంతమంది రాజీనామా యిచ్చారని, ముఖ్యమంత్రిగారి మీద విశ్వాసం లేదని ప్రకటన చేశారని పత్రికలలో చూస్తూ ఉన్నాము. మీటింగులు అక్కడ జరుగుతున్నాయనేది ఫోటోలతో సహా పత్రికలలో చూస్తూనే ఉన్నాము. ముఖ్యమంత్రిగారి మీద అవిశ్వాసం ప్రకటన చేసిన మంత్రులు కేబినెట్‌లో ఉన్నప్పుడు – కలెక్టివ్ రెస్పాన్సిబులిటీ ఉన్నదా లేదా అనేది మా ప్రశ్న. The collective responsibility to this House is there or not? ఛీఫ్ మినిస్టరుగారికి ఒక్కరికే ప్రిరాగటివ్ లేదు అని అనడం లేదు. There are precedents, I know it. చీఫ్ మినిస్టరుగారు పిలిచిన ప్రిసిడెంట్స్ ఉన్నాయి. చీఫ్ మినిస్టరుగారి మీద వ్యతిరేకంగా అవిశ్వాసం ప్రకటించారు. రాజీనామాలు పంపించారు. In that back-ground, Art. 174(1) as the Hon'ble Minister Sri Samarasimha Reddy read out, Art. 163, 164, the collective responsibility is being at stalemate ..... 16 మంది మంత్రులు రాజీనామా చేస్తే యిందులో టోటాలిటీ చూడాలి. The collective responsibility is at stalemate. బయట సమస్యలు చాలా పరిష్కారము కావలసిన అంశాలు ఉన్నాయి. రెగ్యులర్ సెషను పిలవడం అనేది కరెక్టు అవునా కాదా అనేది చర్చనీయాంశంగా వచ్చింది యిక్కడ. తమరు రూలింగు ద్వారా దీనిని పరిష్కారం చేయాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు మంత్రివర్గ సమిష్టి బాధ్యత అయినటువంటి దాని మీద ముఖ్యమంత్రిగారు సమిష్టి బాధ్యత లేకుండా నిర్ణయం తీసుకుని ప్రకటించారు అని సరియైనది కాదని, చట్టబద్ధం కాదని, రాజ్యాంగంలోని ఉదహరణలతో సహా చెప్పారు. దానికి సమాధానంగా సమరసింహారెడ్డిగారు సమాధానం చెప్పారు. నాకు అర్థము కానిది ఒకటి ఉన్నది. పత్రికలలో బాహాటముగా స్పష్టముగా వస్తున్నాయి. యిందులో ఏమీ మినహాయింపు లేదు. ముఖ్యమంత్రిగారు విచారము వ్యక్తము చేసినారని మంత్రులు మాకేమీ తెలియదు అని చెప్పినారని పత్రికలలో వచ్చినది. నా సహచరులు – సభ్యులు చెప్పినట్లుగా సగము మంది మంత్రులు రాజీనామాలు చేసినట్లుగా వారు ఫోటోలలో పడ్డారు. కరచాలనంతో సహా ఫోటోలు వచ్చాయి. నాకు అర్థం కానిది యిక్కడ – గజం మిధ్య, పలాయనం మిధ్య – ఏనుగు వచ్చింది అబద్ధం కాదు, పలాయనం చిత్తగించడం అబద్ధం కాదు. ఏనుగు వచ్చింది నిజం, పలాయనం చిత్తగించడం నిజం. యిందులో ఏమీ మినహాయింపు లేదు. దయచేసి దీనిమీద మీకు రూలింగు యిచ్చే అధికారం ఉంది. రాజ్యాంగపరంగా సమస్య అన్నది వచ్చినప్పుడు, ప్రతిపక్ష నాయకులు చెప్పినప్పుడు, రాజ్యాంగపరంగా సరిగా ఉన్నదని అటు వారు చెప్పినప్పుడు యిటు అటు కూడా వారు వేరు చెప్పవచ్చు. ఆ విధంగా చెప్పే స్కోపు ఉంది. యిందులో ఏది నిజం అనేది మాకే అనుమానం వస్తోంది. రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందా లేదా – అది తేలాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– మీరు యీనాడు శాసనసభలో మాకు యిచ్చినటువంటి నోటీసు శాసనసభ సమావేశము ప్రారంభము కాగానే చనిపోయినటువంటి తోటి శాసనసభ్యులు విషయంలో సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టిన తరువాత అవి ఆమోదించిన తరువాత హౌస్ ఎడ్జర్న్ అవుతుందని చెప్పారు. కాని ప్రతిపక్ష నాయకులు శ్రీ యన్.టి. రామారావుగారు ప్రతిపాదించిన అంశాన్ని దానిలో ఉన్నటువంటి వేలిడిటీని గుర్తించి వారికి సమయాన్ని యిచ్చారు. అదే విధంగా మాకు యిచ్చారు. ఎన్నో విషయాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ వారు చెప్పారు. సమరసింహారెడ్డిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్ యొక్క ఎడ్వైజ్ తీసుకుని శాసనసభను కన్వీన్ చేయడానికి ఆదేశించినారా; లేదా అనేది విషయం. The problem is with the council of Ministers. అసలు కౌన్సిలు ఆఫ్ మినిష్టర్స్ సలహామేరకు గవర్నరుగారు భారతదేశ ప్రెసిడెంటుకు రికమెండు చేసి ప్రెసిడెంటు రూల్ విధించవలసిన అవసరం ఉంది ఈనాడు నిజంగా – శ్రీ యన్.టి. రామారావుగారు రాష్ట్రము రాజ్యాంగ సంక్షోభంలో ఉందని చెప్పారు. దీని మీద మీరు చరిత్రాత్మకమైన రూలింగు యివ్వవలసిన అవసరం ఉంది. ఇది కేవలం నవ్వాలో లేదో కానీ, శాసనసభను పార్టీ వేదికగా చేసుకోడానికి వీలులేదు. ఈనాడు శాసనసభ యొక్క పవిత్రతను కాపాడుకోవాలంటే – మీరు ఈనాడు ఒక బులెటిన్ ఇష్యూ చేశారు. ఈ బులెటిన్‌లో ముఖ్యమంత్రిగారి తరఫున కొంతమంది మంత్రివర్యులు జవాబు చెబుతారని చెప్పారు. కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్ యొక్క సలహా లేదు. దానికి ముఖ్యమంత్రిగారు 'సారీ' చెప్పినట్లుగా పత్రికలలో వచ్చింది. ఇది ఇంటర్నల్ మ్యాటర్. ఇప్పుడు సయోధ్య కుదిరిందని విన్నాం. అందుకు సంతోషిస్తున్నాము కానీ మీరు ఏదయితే బులెటిన్ ఇష్యూ చేశారో – ఎవరయితే మేమంతా రాజీనామా చేశామని చెప్పారో – రాజీనామా చేశామనే భావన వచ్చింది. ఆ విషయం ఇక్కడ క్లియర్ చేయలేదు

11.0 ఉ.

వారు క్లియర్ చేయకముందే శాసనసభను సమావేశపరచిన తరువాత – How they are authorised to occupy their seats without your permission. మీరు టెక్నికల్‌గా–వారు రాజీనామా మీకు ఇచ్చారా లేక ప్రధాన మంత్రిగారికి ఇచ్చారా లేక ముఖ్యమంత్రిగారికే రాజీనామా ఇస్తే అప్పుడే వారు యాక్సెప్ట్ చేస్తారని, కొంప మునిగిపోతుందని ఢిల్లీకి పోయి వుంటే పోయి వుండవచ్చు. అది వేరే విషయం. కాని As on to-day they have resigned. ఒకసారి మన మైండ్‌ను అప్లయిచేసి, నైతికంగా ఆలోచన చేయవలసిన ధర్మం వుంది ఈనాడు. రాజీనామా చేసిన 12 మంది మంత్రులు మిగతా వారికి యాడ్ అయ్యారు. వారందరూ ఈనాడు ఎవరనేది మాకు తెలియదు. హౌస్‌ను సమావేశపరచిన తరువాత, గౌరవనీయ స్పీకరుగారి ద్వారా కూడా మాకా విషయం తెలియలేదు. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పలేదు. మంత్రులు కూడా చెప్పలేదు. అలాంటప్పుడు వారు సభకు ఎలా సమాధానములు చెబుతారు? Is it constitutionally valid? Are they entitled to take their respective seats? Is it not illegal? As on to-day there is no Council of Ministers. It is not at all functioning. ఈనాడు శాసనసభ అగ్నిగోళంగా వుంది. కాబట్టి దీనిపై స్పీకరుగారు స్పష్టమైన రూలింగ్ ఇవ్వాలి. ఇది ఖచ్చితంగా రాజ్యాంగ సంక్షోభమే. సీట్స్ ఎలొకేషన్ మీద కూడా తమరు స్పష్టమైన ప్రకటన చేయాలి. శాసన సభ్యులను ప్రజలను మభ్యపెట్టే విధంగా, తప్పు త్రోవ పట్టే విధంగా సమాధానము వుండకూడదు. శాసనసభలో ఏ మేరకు సీట్స్‌ను కేటాయించారు? రాజీనామా చేసిన మంత్రులకు ఏ విధంగా సీట్లను కేటాయించారు? మీరు బులెటిన్ ఇష్యూ చేశారు కాబట్టి చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ సి. నర్శిరెడ్డి (మక్తల్):– అధ్యక్షా, ఈ సమావేశము చట్టబద్ధమైందా, కాదా అనే సందేహము ఉత్పన్నమైంది. ఇప్పుడు ప్రతిపక్ష నాయకులూ, సమరసింహారెడ్డిగారు వారిద్దరి ప్రశ్నలు విన్న తరువాత, దానికి తోడుగా పత్రికలలో వచ్చిన సమాచారాన్ని చదివిన తరువాత, కనబడేది ఏమిటంటే, ఈ కానిస్టిట్యూషన్ అనేది ఎవరికి వారు వారికి అనుకూలంగా విశదీకరించి మీకు చెబుతున్నారు. కానీ వాస్తవాన్ని ఆలోచన చేస్తే, గత సాంప్రదాయాన్ని దృష్టిలోకి తీసుకుంటే, – సాధారణంగా శాసనసభ సమావేశాన్ని పిలవాలన్నప్పుడు ప్రోరోగ్ అయిన తరువాత, క్యాబినెట్‌లో పెట్టి, క్యాబినెట్ యొక్క ఆమోదాన్ని పొంది, అటుతరువాత, దాన్ని ముఖ్యమంత్రిగారు గవర్నరుగారికి పంపితే వారు సమావేశాన్ని పిలవడమనేది సత్‌సంప్రదాయిం, అది గతము నుండి వస్తున్నది. దాన్ని ఆధారము చేసుకొనే, ముఖ్యమంత్రిగారు, గవర్నరుగారు సమావేశాన్ని పిలువమని కోరిన తరువాత. దాన్ని మంత్రివర్గములో పెట్టడం జరిగినట్లుగా, పత్రికలద్వారా తెలుస్తున్నది. అందులో కొందరు మంత్రులు ఆక్షేపణ చెబితే, ఏదో జరిగిపోయింది. దాన్ని పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదని వారు దానికి సంజాయిషీ చెప్పుకొన్నట్లు, తరువాత సమావేశాన్ని నడుపుకోడానికి పూనుకొన్నారు. వాస్తవంగా, నిజంగా వయొలేషన్ జరిగినట్లుగా స్పష్టంగా కనబడుతున్నది.

ఈ సందర్భములో మరొక ఆక్షేపణకరమైన విషయం ఒకటుంది. మంత్రివర్యులు సమరసింహారెడ్డిగారు, గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు ఏ విధంగానైతే మాట్లాడారో,

అది సమంజసంగా లేదు, *** అనే మాట అనడం జరిగింది. అది చాలా అభ్యంతరకరమైన విషయం. ఒకరిని గురించి ఆ విధంగా మాట్లాడడం అది ఎంతవరకూ సమంజసమైన విషయం కాదు. అవసరమైతే దాన్ని రికార్డుల నుండి తొలగించాలి. లేదా వారిని విత్‌డ్రా అయినా చేసుకొమ్మని చెప్పాలి. అది చేస్తే బాగుంటుంది.

యింకొకటి, అసలు ఈ సమావేశము ఏదయితే పిలువబడిందో ఇది చట్టబద్ధమైనదా కాదా అనే మీమాంస ఏర్పడింది. దాన్ని మీరు క్షుణ్ణంగా పరిశీలించి రూలింగ్ ఇస్తేతప్ప దీనికి పరిష్కారము ఏర్పడదు.

మిస్టర్ స్పీకర్:- మే ఫ్లోర్ లీడర్సుకు అవకాశము ఎందుకు ఇచ్చినానంటే, ఒకరిని మాట్లాడనిచ్చి, రెండవ స్పీడు వస్తే ఫ్లోర్ లీడర్సుకు వచ్చింది అవకాశం; మీరు అవసరం లేదని అనుకొంటే ...

شری محمد امان اللہ خان:- جناب اسپیکر صاحب۔ ابھی اپوزیشن لیڈر مسٹر این ٹی راما راؤ صاحب نے اسمبلی کا اجلاس طلب کرنے کے تعلق سے جو مسئلہ اٹھایا ہے کہ یہ اجلاس قانونی طریقہ کار پر طلب کیا گیا ہے یا نہیں۔ آرٹیکل ۱۶۳ اور ۱۷۴ کا حوالہ بھی دیئے ہیں۔ اسکے بعد سمر سمہا ریڈی نے کچھ قول و شکدھر کے حوالہ بھی دیئے ہیں۔ لیکن اسمبلی کا جو اجلاس طلب کیا گیا ہے اس تعلق سے چیف منسٹر صاحب اپنے منسٹرس آف کونسل سے مشورہ لئے ہیں یا نہیں۔ لیکن ہمیں اخبارات کے ذریعہ معلوم ہوا کہ منسٹرس آف کونسل سے کوئی مشورہ نہیں کیا گیا اور ۱۶ منسٹرس استعفیٰ بھی دے دیئے ہیں۔ ابھی مجھے ٹریژری بنچس کی طرف سے آواز آئی کہ ہم لوگ استعفیٰ گورنر کو نہیں دیئے بلکہ اپنی پارٹی کے صدر کو دیئے ہیں۔ اسکا مطلب یہ ہوا کہ ۱۶ منسٹرس استعفیٰ دے چکے ہیں۔ اسکا یہ بھی مطلب ہوا کہ منسٹرس آف کونسل سے کوئی مشورہ نہیں کیا گیا۔ چیف منسٹر صاحب کا اخلاقی فرض تھا کہ اپنے کابینی رفقاء سے مشورہ کرکے اسمبلی کا اجلاس طلب کرنے کیلئے گورنر سے کہتے۔ اسپیکر صاحب میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ آپ خفیہ رائے دہی کرائیں تو معلوم ہو جائیگا کہ چیف منسٹر پر اعتماد ہے یا نہیں۔ بات کھل کر سامنے آجائیگی۔ کانگریس کے کتنے لوگ روزآنہ اخبارات میں بیانات دے رہے ہیں کہ چیف منسٹر کو چاہیئے کہ وہ استعفیٰ دے دیں۔ وہ لوگ چیف منسٹر کے کئی مسائل پر اختلافات رکھتے ہیں۔ اسی تعلق سے وہ مستعفی ہو رہے ہیں۔ اسی طریقہ سے حکومت اقلیت میں آجاتی ہے۔ اسپیکر صاحب آپ پورے ہاؤز کے ذریعہ خفیہ رائے دہی کروائیں تو معلوم ہو جائیگا۔ اس بعد اجلاس چلا سکتے ہیں۔

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, ఈ శాసనసభ సమావేశాన్ని జరపకూడదని గానీ, జరగకూడదని కానీ మేము కోరడంలేదు. కానీ అవకతవకలు, తప్పులు జరిగినప్పుడు, దాన్ని ఎత్తిచూపే మా యొక్క హక్కును వదలదలచుకోలేదు. మొత్తంగా చూచినప్పుడు, ఆర్టికల్ 163, ఆర్టికల్ 174 ఈ రెండూ బయటచూస్తే, పరస్పరం విరుద్ధంగా వున్నట్లుగా కనబడుతున్నది. అందులో సందేహం లేదు. కానీ ఓవరాల్‌గా చూచినప్పుడు, గవర్నరుగారు ముఖ్యమంత్రిగారి యొక్క ఆధ్వర్యములో మంత్రిమండలి యొక్క సలహా ప్రకారం నడచుకోవలెను. గవర్నరుగారి యొక్క ఫంక్షన్స్‌లో తోడ్పడిన

***Expunged as ordered by the Chair.

మంత్రిమండలి యొక్క సలహా ప్రకారం ఇప్పుడు ఈ సమావేశము ఏర్పడలేదనేది నిర్వివాదాంశం. మొత్తం కానిస్టిట్యూషన్‌లో స్టేట్ లెజిస్లేచరుకు సంబంధించిన అతి కీలకమైన భాగము; కౌల్ ఎండ్ షెగ్దర్‌లో గానీ, లేదా మిగతా వాటిలో కొన్ని రకాల ప్రిసిడెంట్స్ కోట్‌చేసి, వుండవచ్చు గానీ, వాటినే సర్వస్వంగా తీసుకోవడం గానీ, లేక ఇన్‌హెరెంట్‌గా ఈ స్టేట్ లెజిస్లేచరుకున్నటువంటి పవిత్రతను మనం వమ్ము చేసుకోవడం గానీ న్యాయం
11.10 ఉ. కాదు. బయట సామాన్య ప్రజలకు ఏమీ చదువురానటువంటి ఒక అమాయకుడు చూసినప్పుడు కొన్ని విషయాలు స్పష్టంగా కనబడుతూ ఉన్నాయి. శాసన సభా సమావేశాన్ని ఇంకొక 5, 6 రోజులలో జరుపుతాము అనే దానిని కూడ ఎవరికీ తెలియకుండా రహస్యముగా పెట్టవలసిన గతి ఏమి పట్టింది. లెజిస్లేచరు అంటే మన అసెంబ్లీ సమావేశాలు ఎప్పుడు జరుగుతాయి అనేది పత్రికలలో 17వ 18వ అని 19 నో అని చెప్పుకోవలసిన గతి పట్టింది. అది ఒక భాగము. రెండవది ఏమిటంటే, దీనికి మాకు ఒక రిప్లయి కూడ రావలసి ఉంది, అది ధర్మం. 12, 13 మంది రాజీనామా ఇచ్చారని, శాసనసభ రేపో మాపో సమావేశము అవుతుంది అనగా ఇచ్చారు అంటే అసలు ఈ మంత్రిమండలి ఉంటుందా, ఈ పరిపాలన నడుస్తుందా అనేది చర్చనీయాంశము. రెండవది, వారి అంతరంగిక విషయంలో జోక్యము కలుగజేసుకోవలసిన అవసరం, ఉద్దేశం మాకు లేదు. కాని అది పబ్లిక్ ప్రోపర్టీ అయినప్పుడు మాత్రము మేము మాట్లాడవలసిన పరిస్థితి వస్తుంది. ఒక మంత్రి మంత్రిమండలిలో ఉంటూ బయట ప్రభుత్వ వ్యతిరేక ప్రకటనలు విరుద్ధమైన ప్రకటనలు ఇచ్చినప్పుడు శాసనసభలో మంత్రిగా కూర్చుని ఉండడం ఏమి నైతిక ధర్మం అవుతుంది ఏ చట్టపరంగా సమర్థనీయం అవుతుంది. ఇది ఒక ప్రభుత్వంగా ఉన్నది అని చెప్పడానికి ఏ విధంగా సమంజసం అవుతుంది? కాన్‌స్టిట్యూషన్‌లో వర్డు బై వర్డు అక్కడే ఏమి ఉంది అనేది కాకుండా ఈ కాన్‌స్టిట్యూషన్ తరువాత ప్రధానమైనటువంటి మన ప్రజాస్వామిక సాంప్రదాయాలు, సూత్రాలు ఏమిటి దాని మీద మీరు స్పష్టంగా చెప్పండి. శాసన సభ జరగవలసిందే. వద్దు అనడంలేదు.

Sri P. Asnoka Gajapathi Raju (Vijayanagaram):- Sir, the Constitution as is in its totality, here, we are discussing about two things. Both the articles are extremely Important. Sir, I am quoting from Kaul and Shakdhar, from page 616:-

"The Council of Ministers is collectively responsible to the Lok Sabha. The responsibility is joint and indivisible. There is no specific provision in the Constitution, laying down that the indivisual responsibility of a Minister and his accountability to Parliament for all acts of omission and commission in dealing of his charge." This is one thing Sir. Another thing, in page 617 Sir,

"The Cabinet responsibility to Lok Sabha, implies that not only the Prime Minister but also a substantial majority of Members of the Council should be chosen from amongst the Members of the Lok Sabha - but it is not unconstitutional if the Prime Minister or a number of Members are from the Rajya Sabha."

Sir, if you read further on, it clearly states, that the Ministers have to have confidence and the Chief Minister has to have the confidence of the Council of Ministers. Sir,

recently in the Press we have been reading the statement of various "MINISTERS' INCLINED". I emphasise the word "INCLINED" and there cannot be part of the decision of the Chief Minister, and Sir, this implies that they are disassociating with the Chief Minister's decision.

Sir, under Article 174 - it is summoning the August House. Article 164-2 - deals totally, which is a continuous article, that the council of Ministers headed by the Chief Minister is responsible and accountable to this august house. When there is dissension from among the Ministers to create to such an extent where they disassociated publicly with one another, Sir, it is a break down of Constitutional Government. So, article 164-2 is not in play to-day at all. This is the problem. Even conventions are developed, even article 174 conventions have developed over the years, where the Cabinet of Ministers meet and they recommend to the Governor. Then the House is summoned Sir. True, the Council of Ministers were consulted after the House was summoned. This also we have heard in the Press and that the Chief Minister apologised. Sir, now-a-days apologies have no value Sir. Everyone is apologising - you are expunging from the Records of the House. Sir, this has become a common affair.

Mr. Speaker:- It is not relevant here please.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we can also make insight comments but it is irrelevant as observed by you. Therefore we will not give insight comments - but the important thing here is that the Council of Ministers have to be collectively responsible to this House by sending in Resignation to whichever their party head or whatever - stating that they are disassociating themselves with the decisions of Government Sir. That itself is against the article 164-2 and therefore this Council of Ministers does not have the collective responsibility to this House.

This is what we wanted you to note Sir. And as per the article 174 also - post-sanction of the Cabinet is incorrect Sir. It is against the convention Sir. What we all request you is to correct the situation. Sir, we need this House. There are too many problems of the people that have to be reflected here. Kindly correct the situation Sir.

Mr. Speaker:- Yes - I have followed.

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):- అధ్యక్షా, మన ముందు ఉన్నటువంటి సమస్య మొట్టమొదట అసలు ఈ సమనింగు సవ్యముగా జరిగిందా లేదా అనే ఒక దానితోనే ప్రారంభం అయింది, తరువాత అనేక విషయాలు దీనిలో దొర్లుతూ ఉన్నాయి. అధ్యక్షా, సమనింగుకి సంబంధించినంతవరకు తమ కార్యాలయము జారీ చేసినటువంటి నోటీసు క్లియరుగా ఆర్టికల్ 174 సబ్ సెక్షన్ అనే దానితోనే తప్ప మరొక సెక్షన్ కోట్‌చేసి ఈ హౌసు సమన్ చేయాలి అనా? కనుక ఆర్టికల్ 174 క్లాజు (1) ప్రకారం సమన్ చేయడం సబబు కాదా ఏద్కైనా వైరుధ్యం ఉందా అనేది ఆలోచిస్తే సబబుగా

ఉంటుంది ఏ ఆర్టికల్‌ని కోట్ చేశారో అది కాకుండా మరికొన్ని ఇర్రిలవెంటు ఆర్టికల్సుని తీసుకువచ్చి డిస్కస్ చేసి మాట్లాడడం ఉచితముగా ఉండదు. సమంజసం కాదు. ఇదివరలో కూడ ఇటువంటి కన్‌వెన్షన్సు ఉన్నాయి. అటువంటి కన్‌వెన్షన్సు ఇదివరలో ఉన్నాయి కాబట్టి ఇప్పుడు చేస్తాము అని కాదు. అధ్యక్షా, బిజినెస్ రూల్సు కూడ స్పష్టంగా చెబుతున్నాయి. తమకు కూడ తెలుసు. శాసనసభ సమనింగు గాని ప్రోరోగేషన్ గాని ఒక రకంగా ఉంటుంది. దానిని ఎవరూ కాదనడంలేదు. రూల్సు ప్రకారంగా కూడ "Council of Ministers will be responsible for the House" and Item 2 of Schedule 2 says "Proposals to dissolve the Legislative or the State - and proposal to implement legislature is not mentioned in this. Only in case of the proposals to dissolve the Legislature of the State, a reference should be made to the Council of Ministers." This is very clear in the Business Rules. అయితే బిజినెస్ రూల్సు కాన్‌స్టిట్యూషన్ పవర్సుని ఓవర్‌రైడు చేయాలి అని నేను చెప్పడం లేదు. ఇది వరకు కూడ తమకు కూడ గుర్తుండి ఉంటుంది. శాసనసభా సమావేశము ముగిసిన తరువాత ప్రోరోగేషనుకి ముందు ఎప్పుడైనా సరే ముఖ్యమంత్రిమండలి సమావేశాన్ని పిలిచి ఆమోదించేటటువంటి సాంప్రదాయము లేదు. గవర్నరుగారికి ప్రతిపాదన వెళ్లిన తరువాత పూర్వాపరాలు ఆలోచించి తృప్తి పడ్డ తరువాతే వారు సమనింగుకి నోటీసు ఇచ్చారే తప్ప అట్లాకాకుండా ఉంటే వారు మరొక తారీకు మంచిది అని గాని మంత్రివర్గం చర్చించి ఆమోదించి ఉంటే బాగుంటుందని భావించి ఉంటే తిరిగి చీఫ్ మినిస్టరుగారికి తమ ద్వారా పంపించేటటువంటి సంపూర్ణమైనటువంటి అధికారం ఉన్నది. అంతేకాకుండా ఈ సమనింగుకి సంబంధించినటువంటి అంశం కాకపోయినప్పటికి క్యాబినెట్‌లో కొంతమంది మంత్రులు రాజీనామా చేశారు అది ఎలా క్యాబినెట్ అవుతుంది దానికి వేలిడిటి ఏవి అని అనేకమైన అంశాలు అది ఇప్పుడు రిలవెంటు కాదు, చర్చ జరిగింది కాబట్టి ఒక మాట చెప్పాలి. అధ్యక్షా, మనం ఇదివరకు ఎన్నో సందర్భాలు చూశాము ముఖ్యమంత్రి ఎవరైనా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత 3, 4 రోజులు మంత్రివర్గాన్ని వేసుకోకుండా ఉన్నప్పటికి కూడ ఆయన ప్రభుత్వం గానే చలామణి అయ్యారు. అంతేకాదు. మరొక సందర్భంలో ముఖ్యమంత్రిగారు 31 మంది మంత్రులు రాజీనామా చేసిన తరువాత కూడ వారము రోజులు ప్రభుత్వం నడిచింది. కాన్‌స్టిట్యూషనల్ వేలిడిటీ కాదు అని అనలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– శాసనసభ నడవలేదు అప్పుడు ——

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వారు అంతమంది మాట్లాడితే మేము ఓపికగా విన్నాము. ఇప్పుడు వారికి రెండు నిముషాలు ఓపిక లేకుంటే ఎట్లా? లేకపోతే విటమిన్ బి. గాని ఏదైనా టాబ్లెట్స్ తీసుకోమనండి.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వైద్యశాఖ మంత్రిగా ఆ మాత్రం సలహా చెప్పక పోతే ఎట్లా, ఇక రెండవది మంత్రివర్గంలో భేదాభిప్రాయాలు గాని ఏమైనా ఉంటే అది పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యవహారం. అది కాంగ్రెస్ పార్టీ హైకమాండు
1·20 వారు ఆలోచించవలసిన విషయం. పత్రికలలో ఫలానా వారు రాజీనామాలు ఇచ్చారు, ఫలానా వారు ఇచ్చారు అనే మాట అది కూడ మేము చదువుతూ ఉన్నాము. అది మాత్రమే కాదు.

నేను ఇందాక చెప్పినట్లు 31 మంది మంత్రులు ముఖ్యమంత్రిగారికి రాజీనామాలు నేరుగా ఇస్తే ఆయన ఆమోదించిన తరువాత కూడా వారం రోజులు ప్రభుత్వం నడిచిందా, లేదా? ఈవేళ ఏ సంక్షోభం లేదు. కాంగ్రెస్ చరిత్రలో బేదాభిప్రాయాలు ఉంటే వాటిని మేము చర్చించుకుంటాము, పరిష్కరించుకుంటాము. ఆ తాహతు కాంగ్రెస్ పార్టీలో ఉంది. పెద్ద బేదాభిప్రాయాలు ఉంటే సార్వవుట్ చేసుకుంటాము. అది శాసనసభ సమావేశాలకు అభ్యంతరం కాదు. తమరిని ఆ రిజల్యూషన్స్ చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– హౌవుస్ ఆర్డర్‌లో ఉందా? ఏ సందర్భములో రాజీనామాలు చేశారు, వాటిని ఏక్సెప్ట్ చేశారా?

Mr. Speaker:- Now, I have to give my ruling.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– తాము రూలింగ్ ఇవ్వండి.

Mr. Speaker:- I am not going to give chance to anybody.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రోశయ్యగారిని చెప్పమనండి – ఉపసంహరించు కున్నారా, లేదా? He cannot keep the House in dark.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వన్ మినిట్ .....

Mr. Speaker:- No, No, I am not going to give to anybody.

Sri Ch. Vidyasagar Rao:- The House cannot be run on the whins and fancies of the Congress Party. కాంగ్రెస్‌పార్టీలో అ:తకలహాలు ఉంటే మరి మంత్రులు రాజీనామాలు చేశామని చెప్పిన తరువాత ఉపసంహరించుకున్నారా? లేక ఏక్సెప్ట్ చేశారా? ఈ విషయాలు చెప్పకపోతే it is not in order. Then, how can we continue here?

Mr. Speaker:- No, No.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేయాలి, లేకపోతే మంత్రులు చెప్పాలి. శాసనసభను సమన్ చేస్తూ కృష్ణమూర్తిగారు ఒక బులిటెన్ ఇచ్చారు. We are temporary artists. Democracy is permanent. We are supposed to play effectively. Either Mr. Rosaiah or the Chief Minister or the concerned Ministers should clarify.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు చెప్తారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారిని అయినా చెప్పమనండి. ఏక్సెప్ట్ చేయలేదా? మంత్రులను అయినా రిప్లయి చేయమనండి.

భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):- ఇరు వర్గాల ఆర్గుమెంట్స్, కౌంటర్ ఆర్గ్యుమెంట్స్ విన్నారు. తమరు రూలింగ్ ఇవ్వవలసి ఉంది, as to whether the summoning of the House is in order or not. దీని మీద ఇంక చర్చ అక్కరలేదు.

(Sri M. Raghumareddy and others rose to speak)

Mr. Speaker:- I am not going to hear anybody now. Advantage shall not be taken to be weakness. You must take your seats. అపోజిషన్ లీడర్‌గారు రెయిజ్ చేసిన పాయింట్ ఆఫ్ ఆర్డరు, అల్టిమేట్‌గా అపోజిషన్ లీడర్స్ అందరూ మాట్లాడారు. అసెంబ్లీ నడవవలసిందే.

Sri P. Ashoka Gajapathi Raju:- What about the other points?

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారు చెప్పారు. He made it clear.

శ్రీ కె. విద్యాధరరావు:- లీడర్ ఆఫ్ ది హౌస్ చేయాలి.

Mr. Speaker:- I am not going to give you. Please take your seat.

శ్రీ కె. విద్యాధరరావు:- రోశయ్యగారు ఆరోగ్యం గురించి 'బి' విటమిన్ గురించి చెప్పారు.

**రూలింగు : శాసనసభ ఏడవ సమావేశము ఏర్పాటు చేసిన విధానము గురించి**

మిస్టర్ స్పీకర్:- రాజీనామాలు పత్రికలలో వచ్చిన మాట వారు చెప్పారు. రూలింగ్ దాని మీద ఏదీ ఉండదు. అసెంబ్లీ నడవవలసిందే. రిజల్యూషన్స్ మూవ్ కావలసినవి ఉన్నాయి. As per the procedure in Kaul and Shakder, page 145 to which the Hon'ble Members have referred, the Governor shall summon or prorogue the Legislature a convention shall be developed that the Chief Minister should fix the date of summoning or prorogation after consulting the Presiding Officer concerned. The Governor may sugguest an alternative date, but it shall be left to the Chief Minister or the Cabinet. According to the Business Rules, Rule 32 (1) says that all cases relating to summoning or prorogation of the Legislature shall be circulated to the Chief Minister for issue of orders. All the cases that are to be referred to the Cabinet for approval are detailed in the Schedule-2 of the Business Rules. Proposal to summon the Legislature is not mentioned in the Schedule-2. Only in the case of proposal to dissolve the Legislature of the State, reference should be made to the Council of Ministers. It is a proposal to summon the Legislature and it is the subject of the Chief Minister. Such a proposal need not be referred to the Cabinet as per Schedule-2.

శ్రీ కె. విద్యాధరరావు:– ఆర్టికల్ 163 గురించి చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– రాజీనామాల గురించి పత్రికలలో వారు ఇచ్చానట్లుగా హైకమాండ్‌కి వచ్చింది. నా నోటీసుకి రాలేదు. అవి పేపర్స్‌లో తప్ప రాలేదు. కాబట్టి నేను చెప్పదలచుకోలేదు. As per the Business Rules, the proposal to summon the Legislature do not require the approval of the Cabinet. The point raised by the Leader of Opposition and others is overruled and the summoning notification is in order.

## సంతాప ప్రతిపాదనలు

### (1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ ఎమ్. నాగిరెడ్డిగారి మృతిపట్ల సంతాపము

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):– అధ్యక్షా, ఈ గౌరవసభలో సభ్యుడిగా ఉండి రాయచోటి నియోజకవర్గ ప్రతినిధిగా సద్గుణ గనిగా ఉండి ప్రమాదములో చనిపోయి నటువంటి శ్రీ ఎమ్. నాగిరెడ్డిగారి మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని ఈ సభ తెలపాలని మనవిచేస్తున్నాను. నాగిరెడ్డిగారు ఈ సభకు చిరపరిచితుడు. నాకు దగ్గర అప్పుడు. వారి నియోజకవర్గం కోసముగా ఏమైనా త్యాగాలు చేసి వారి ప్రజల కోర్కెల కోసముగా పట్టుపట్టి పని చేయించినటువంటి వ్యక్తి. యథార్థానికి రాయచోటిలో ఏళ్ల తరబడి ఉన్నటువంటి ముఖ్యమైన సమస్య త్రాగునీటి సమస్య. ఆయన దాని కోసం పోరాడి ఏ విధంగా సాధించుకోగలిగాడు అంటే అది ఆయన పట్టుదల, కార్యదీక్షకు ప్రతీక అని చెప్పక తప్పదు. అలాగే విద్యార్థుల కోసం కళాశాల విషయం అయితేనేమి, అనేక సమస్యలు విషయం అయితేనేమి పోరాడి ఒక శాసనసభ్యుడిగా ఆయన ఎంతో మంచి పని చేయగలిగాడని నేను మనవిచేస్తున్నాను. వారి మరణం పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నదని మనవిచేస్తున్నాను.

### (2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఆర్.ఎమ్. మనోహర్‌గారి మృతిపట్ల సంతాపము

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– గతములో ఈ శాసనసభలో సభ్యుడిగా ఉన్నటువంటి శ్రీ ఆర్.ఎమ్. మనోహర్‌గారు, ఒక ప్రత్యేకమైన వ్యక్తి ఆయన. యదార్థానికి 11.30 ఉ.
చెప్పాలంటే ఈ రాష్ట్రంలో ఇందిరా బ్రిగేడ్‌ను తయారుచేసి ....

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– సిట్టింగ్ మెంబర్ కండొలెన్స్ మోషన్‌ను సపరేట్‌గా ఆమోదిద్దాము, మాజీ మెంబర్స్‌కు సంబంధించిన కండొలెన్స్ మోషన్స్‌ను కలిపి తీసుకొందాం.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– అట్లాగే. గౌరవ సభ్యుడు నాగిరెడ్డిగారి మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తంచేసే తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- సిట్టింగ్ మెంబర్‌కు సంబంధించినంతవరకు ముఖ్య మంత్రిగారు మాట్లాడారు. ఫ్లోర్ లీడర్స్ మాట్లాడిన తరువాత ఎవరైనా మాట్లాడదలచు కుంటే మాట్లాడిన తరువాత ఈ తీర్మానాన్ని సపరేట్‌గా పాస్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- వారిని మాట్లాడనివ్వండి.

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి):- అధ్యక్షా, 9వ శాసన సభలో సభ్యులుగా వున్న నాగిరెడ్డిగారు ఈనాడు మన మధ్య లేరంటే చాలా బాధగా ఉంది. వారు ఎప్పుడు మాట్లాడినా వారి నియోజకవర్గ సమస్యల గురించి, ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాల గురించి, మరీ ముఖ్యంగా 'రీకో' గురించి ఎక్కువగా మాట్లాడేవారు. వారు రాయచోటికి మంచినీటి సరఫరా విషయంలోగాని, బస్‌స్టాండ్ ఏర్పాటు విషయంలోగాని ఆలస్యం జరిగితే పట్టుపట్టి సాధించుకొన్నారు. ఆయన ఏ మంత్రి వద్దకు వెళ్లినా తన నియోజకవర్గానికి సంబంధించిన పనులను పట్టుదలతో చేయించుకొనేవారు. ముఖ్యంగా 'రీకో' విషయంలో 46 లక్షల రూపాయలు కట్టాలంటే 24 గంటలలోపల రైతుల దగ్గర నుంచి 20 లక్షల రూపాయలు వసూలు చేసి డి.డి. తెచ్చిచ్చిన వ్యక్తి. రైతుల సమస్యల విషయంలోగాని, సామాన్య ప్రజానీకం విషయంలోగానీ ఎప్పుడూ కృషిచేసే నాగిరెడ్డిగారు ఈనాడు మన మధ్య లేకపోవడం ఎంతో బాధగా ఉంది. వారి ఆత్మకు శాంతి కలగాలంటే వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తే బాగుంటుంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలనీ, శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఈ సభ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

హోం శాఖామంత్రి (డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి):- అధ్యక్షా, నాగిరెడ్డిగారు మాకు చిరపరిచితులు. వారు రాయలసీమ ప్రాంత సమస్యలైతేనేమి, వారి నియోజకవర్గ సమస్యలైతేనేమి పరిష్కరించేందుకు, అలాగే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు వచ్చేవారు. చదువు తక్కువ అయినా రైతు బిడ్డగా ఆయన ఆ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి. అలాంటి వ్యక్తి ఈ రోజు మనందరి మధ్య లేకుండాపోవడం చాలా బాధాకరమైన విషయం. వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలపాలని ఈ సభను కోరుతున్నాను.

శ్రీ జె. రాఘవరావు (అద్దంకి):- అధ్యక్షా, ఈ శాసనసభలోనూ, గత శాసనసభలోనూ రాయచోటి స్థానానికి ప్రాతినిధ్యం వహించిన నాగిరెడ్డిగారు, మేము న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో ప్రక్కప్రక్కనే ఉన్నాం. వారు స్నేహితానికి, మంచితనానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారు. నేను కొత్తగా ప్రాతినిధ్యం వహించే ఎం.ఎల్.ఏ.ను అయినా వారు ప్రజా సమస్య గురించి నాకు ఎన్నో విషయాలు చెప్పేవారు, ప్రజలకు సహాయం చేయాలనీ, ప్రజలకు సహాయం చేసేటప్పుడు చాలా పట్టుదలగా వుండాలనీ నాకు ఎప్పుడూ చెపుతుండేవారు. వారి ఆకస్మిక మరణానికి విచారాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా తరఫున సానుభూతిని తెలియ జేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ ఎం. నాగిరెడ్డిగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ ఎం. నాగిరెడ్డిగారు 1985లో తొలిసారిగా రాయచోటి నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. వీరు తిరిగి 1990 లో జరిగిన ఉప ఎన్నికలలో అదే నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. రాయలసీమ సమస్యలపై జరిగిన ఉద్యమాలలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. వీరు 1992 మే 4వ తేదీన కడపలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. వీరి వయస్సు 48 సంవత్సరములు.

(సంతాపసూచకముగా సభ రెండు నిమిషములు మౌనం పాటించింది)

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు డా. ఆర్.ఎం. మనోహర్‌గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియచేస్తున్నారు."

డాక్టర్ ఆర్.ఎం. మనోహర్‌గారు 1978లో మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికైనారు. వీరు ఇందిరా బ్రిగేడ్ వ్యవస్థాపక కమాండెంటు. వీరికి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో సన్నిహిత సంబంధం ఉండేది. వీరు ఏప్రిల్ 10వ తేదీన బేగంపేటలోని స్వగృహంలో మరణించారు. వీరి వయస్సు 65 సంవత్సరాలు.

## (3) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎస్.కె.వి. కృష్ణావతారంగారి మరణం పట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్.- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎస్.కె.వి. కృష్ణావతారంగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నాను."

శ్రీ కృష్ణావతారంగారు 1955 నుండి 1962 వరకు తాడేపల్లి గూడెం నియోజకవర్గం నుండి శాసనసభకు ప్రాతినిధ్యం వహించినారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా పని చేసినారు. వీరు 1992 ఏప్రిల్ 25వ తేదీన ఏలూరులోని స్వగృహంలో గుండెపోటుతో మరణించారు. వీరి వయస్సు 80 సంవత్సరములు.

## (4) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బయ్యపరెడ్డిగారి మృతిపట్ల సంతాపం

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ బయ్యపరెడ్డిగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ బయ్యపరెడ్డిగారు 1962 నుండి 1967 వరకు గోరంట్ల నియోజకవర్గపు శాసన సభ్యుడిగా వున్నారు. వీరు మే 9వ తేదీన ధర్మవరం సమీపంలోని గొట్లూరు పెదవంక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.

## (5) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అల్లూరి బాపినీడుగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:– "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ అల్లూరి బాపినీడుగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ అల్లూరి బాపినీడుగారు 1957 మరియు 1962 సంవత్సరములో జరిగిన ఎన్నికలలో పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. వీరు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. పశ్చిమ గోదావరి జిల్లా జడ్.పి. ఛైర్మన్‌గా పని చేశారు. ఒకమారు ఎమ్.ఎల్.సి.గా కూడా వున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయాల్ని మూడు దశాబ్దాలపాటు శాసించిన వ్యక్తిగా శ్రీ బాపినీడుగారు పేరుపొందారు. ఏలూరులోని సర్ సి.ఆర్. కళాశాలకు గత 30 ఏళ్ళుగా ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. ఆయన దీర్ఘకాలంగా కాలికి వ్రణం మూలంగా అస్వస్థతతో వున్నారు. రెండు నెలల క్రితం ఆయనకు గుండెపోటు వచ్చింది. నగరంలోని సెయింట్ థెరిసా ఆసుపత్రిలో జూన్ 24వ తేదిన నిద్రలో వుండగానే గుండెపోటు వచ్చి మరణించారు. ఆయన వయస్సు 81 సంవత్సరములు.

## (6) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ టి.కె.ఆర్. శర్మగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:– "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ టి.కె.ఆర్. శర్మగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ టి.కె.ఆర్. శర్మగారు 1962 నుండి 1967 వరకు కర్నూలు నియోజకవర్గపు శాసనసభ్యుడిగా వున్నారు. వీరు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. వీరు నిజామ్ పాలనకు, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన సత్యాగ్రహంలో పాల్గొని జైలుకి వెళ్లారు. వీరు నంద్యాలలో లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తూ అనేక మంది యువకులను కాంగ్రెస్ పట్ల ప్రభావితుల్నిచేసి పార్టీ ప్రతిష్టను ఇనుమడింపజేశారు. వీరు హైదరాబాదులోని నిజాం అర్థోపెడిక్ ఆసుపత్రిలో ఆగస్టు 9 ఉదయం 10.30 గం.లకు మరణించారు. వీరి వయస్సు 69 సంవత్సరములు.

## (7) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కావలి నారాయణగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:– "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కావలి నారాయణగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ కావలి నారాయణగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలో 1952–55 మధ్య ఎం ఎల్.ఏ.గా వున్నారు. ప్రొఫెసర్ ఎన్.జి. రంగాగారు నడిపిన రైతు ఉద్యమంలో వీరు పాల్గొన్నారు. వీరు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. వీరు శ్రీకాకుళం జిల్లాలో ఈ సంవత్సరం జులై 7న మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాం.

(ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు సర్వశ్రీ ఆర్.ఎం. మనోహర్,
ఎస్.కె.వి. కృష్ణావతారం, బయ్యపరెడ్డి, అల్లూరి బాపినీడు,
టి.కె.ఆర్.శర్మ మరియు కావలి నారాయణగార్ల మృతికి సంతాప సూచకంగా
సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

మిస్టర్ స్పీకర్:– సభను రేపు ఉదయం 8.30 గం.ల వరకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి గురువారం, 20 ఆగష్టు, 1992 ఉదయం 8.30 గం.లకు
సమావేశమవుటకుగాను ఉదయం 11.42 గం.లకు వాయిదాపడినది.)

| | | | |
|---|---|---|---|
| | | | పేజి·నెం· |
| 5· | ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అల్లూరి బాపినీడుగారి మృతిపట్ల సంతాపము· | .. | 20 |
| 6· | ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ టి·కె·ఆర్· శర్మగారి మృతిపట్ల సంతాపము· | .. | 20 |
| 7· | ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కావలి నారాయణగారి మృతిపట్ల సంతాపము· | .. | 21 |